నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం08
జూన్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# వేమిరెడ్డి దంపతుల విజయం..... ఆనందం లో జిల్లా ప్రజానీకం

**-కేంద్ర మంత్రి పదవి ఖాయం**

**-అభివృద్ధి వైపు కోవూరు**

**-ప్రశాంతిరెడ్డి తో కోవూరు ప్రశాంతం**

**-స్వయం కృత అపరాధం .**

**నెల్లూరు బ్యూరో, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )సార్వత్రిక ఎన్నికలు వేమిరెడ్డి దంపతులను విజేతలు చేయడం జిల్లా ప్రజలకు ఆనందకర మైంది. ప్రజా సేవ తప్ప రాజకీయం తెలియని దంపతులు తొలిసారి రాజకీయ రంగం లో కి దిగిన దంపతులు మొదటి ప్రయత్నం లోనే విజయం సాధించి జిల్లా ప్రజల మదిలో ఆనందం నిలిపారు. జిల్లా లో దంపతులు ఇద్దరు పోటీ చేసి గెలవడం ఇదే మొదటి సారి కావడం విశేషం**

**కేంద్ర మంత్రి పదవి ఖాయం.........**
కేంద్రం లో ఎన్. డి. ఏ విజయం సాధించడం తో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి కేంద్ర మంత్రి పదవి ఖాయమని నెల్లూరు జిల్లా ప్రజలు భావిస్తున్నారు. రాజ్యసభ సభ్యులు గా ఉన్న సమయం లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీ నేతలతో సక్యత గా ఉండి చక్రం తిప్పిన సందర్భాలు ఉన్నాయి. ఎన్. డి. ఏ. కు తెలుగుదేశం పార్టీ మద్దతు ఉండడం తో పాటు కేంద్ర మంత్రి వర్గం లో చేరడం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి కలిసి వచ్చిందంటున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి మంత్రి పదవి వస్తే నెల్లూరు జిల్లా లో అభివృద్ధి పరుగులు తీస్తుందని భావిస్తున్నారు.



**కోవూరు లో అభివృద్ధి పరుగులు.....**
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గం శాసన సభ్యులు గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లు గెలవడం తో కోవూరు నియోజకవర్గం లో అభివృద్ధి పరుగులు తీస్తుందని ప్రజలు భావిస్తున్నారు. ఇదే సమయం లో కేంద్ర మంత్రి పదవి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి వస్తుందన్న సమాచారం కోవూరు నియోజకవర్గం ప్రజలను ఆనందం లో ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. వివాద రహితులైన వేమిరెడ్డి దంపతులు తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసిన వేమిరెడ్డి చారిట్రబుల్ ట్రస్ట్ తో పాటు, ప్రభుత్వ నిధులతో కోవూరు నియోజకవర్గానికి కళ తీరుస్తారని ప్రజలు నమ్ముతున్నారు

**ప్రశాంతి రెడ్డి తో ప్రశాంతం........**
కోవూరు నియోజకవర్గం లో గత ఐదు సంవత్సరాలు గా మట్టి, ఇసుక, గ్రావెల్, మాఫియా తో, దాడులతో ప్రశాంతతను కోల్పోయిన పరిస్థితులు ప్రశాంతి రెడ్డి గెలుపు తో మారిపోను న్నాయని ప్రజలు భావిస్తున్నారు.



ప్రశాంతి రెడ్డి గెలుపు తో కోవూరు నియోజకవర్గం లో ప్రశాంతం నెలకొని పాత రోజులు వస్తాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వేమిరెడ్డి దంపతులు వివాదరహితులు కావడం తో రాజకీయ వివా దాలు దూరం చేస్తారని అంటున్నారు.

**స్వయం కృత అపరాధం........**
కోవూరు నియోజకవర్గం లో వైస్సార్సీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఓటమి స్వయం కృత అపరాధమని ప్రజలు భావిస్తున్నారు. వేమిరెడ్డి దంపతులను అది దంపతులు అని కొనియాడిన నోటితోనే ప్రసన్న వారిని వ్యక్తి గతం గా విమర్శించడం ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. తన చేసిన పనులను ప్రజలకు చెప్పక పోగా ప్రతి సభలో వేమిరెడ్డి దంపతులు పై విమర్శలు చేయడం తో మహిళలు ఆగ్రహం చెందారు. నియోజకవర్గం లో తన తమ్ముళ్లు అని చెప్పి పొగిడిన వారిని చెప్పుడు మాటలు విని జైలు కు పంపడం ప్రసన్న కుమార్ రెడ్డి పాలిట శాపం గా మారిపోయింది. పోలింగ్ రోజు సైతం పోలింగ్ భూతుల వద్ద వివాదాలు రెచ్చగొట్టడం తో ప్రజలు ప్రసన్న కుమార్ రెడ్డి ని ఛీ కొట్టారు.

## చిరువ్యాపారులకు సిటీ ఎమ్మెల్యే నారాయణ చేయూత

**- నెల్లూరు నగర నియోజకవర్గపరిధిలోని 18 మంది చిరువ్యాపారులకు తోపుడుబండ్లు అందజేత**

**- ఎన్నికల ప్రచారంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను చూశా**

**- ప్రజల జీవనోపాధులు మెరుగుపరచడంతో పాటు నెల్లూరు అభివృద్ధే లక్ష్యం**

**- గతంలో ఆధరణ ప్రోగ్రామ్ ద్వారా స్కిల్‌డెవలప్‌మెంట్స్ మెరుగుదల**

**- వైసీపీ క్లోజ్ చేసిన పథకాలన్నింటినీ తిరిగి పునఃప్రారంభిస్తాం**



2లో...

## పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం

**- డిటిసి చందర్ వెల్లడి**



**నెల్లూరు క్రైం మేజర్ న్యూస్:**పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యంగా నిర్వర్తించాలని జిల్లా ఉప రవాణా కమిషనర్ బి చందర్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ మాస సందర్భంగా డిటిసి కార్యాలయంలో అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డి టి సి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలని తెలియజేశారు . ఇన్చార్జి ఆర్టీవో మురళి మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ప్రాంతాల్లో చెట్లను పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు బాలమురళి, బాబు, కార్తీక్ ,పవన్ కుమార్, రాంబాబు, గోపి నాయక్ పూర్ణచంద్రరావు ,స్వప్నికల్ రెడ్డి ,రఘువరన్ రెడ్డి ,కిషోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలో జగన్ ఫోటోలు తొలగించిన జమ్మలపాలెం టిడిపి నేతలు




2లో...

## నాలుగు రోజులుగా కిటకిట లాడుతున్న కోటంరెడ్డి కార్యాలయం

**-వెల్లువెత్తుతున్న అభిమానం**

**- కోటంరెడ్డి సోదరులను అభినందించేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న నేతలు, కార్యకర్తలు**



**నెల్లూరు (మేజర్ న్యూస్** గత నాలుగు రోజులగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం టిడిపి నేతలు, కార్యకర్తలు అధికారులు, వివిధ సంఘాల నేతలతో కిటకిటలాడుతోంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా వరుసగా మూడవసారి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలుపొందడంతో పాటు గెలుపులో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అత్యంత కీలకపాత్ర పోషించిన సంఘటన తెలిసిందే. దీంతో నెల్లూరు రూరల్ సంబంధించిన నేతలు, కార్యకర్తలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది, వివిధ సంఘాల నేతలు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద క్యూ కట్టారు. కోటంరెడ్డి సోదరులకు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు. ఫలితాలు వచ్చి నాలుగు రోజులవుతున్న జన ప్రవాహం మాత్రం తగ్గటం లేదు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## సచివాలయంలో జగన్ ఫోటోలు తొలగించిన జమ్మలపాలెం టిడిపి నేతలు

**జలదంకి, మేజర్ న్యూస్ :-**జమ్మలపాలెం టిడిపి నాయకులు సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాల పైన వున్నా జగన్ మోహన్ రెడ్డి ఫోటోలను తొలగించారు. అదే స్థానంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ కాబోయే సీఎం నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటో మరియు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఫోటో లను ఏర్పాటు చేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ల సహకారంతో జమ్మలపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

## నారా లోకేష్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి 164 సీట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు.. మంగళగిరిలో పోటీ చేసి 91 వేల భారీ మెజారిటీతో గెలిచి మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ చరిత్ర తిరగరాసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ గారిని ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం పుష్ప గుచ్చం అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

## ఎమ్మెల్యే పొంగూరు నారాయణ కలిసిన ప్రముఖ వైద్యులుడాక్టర్ రమేష్



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**నెల్లూరు నగర ప్రజలకు సుపరిచితులు, పేదల డాక్టర్ గా పేరొందిన రంగనాయకులపేట కు చెందిన ప్రముఖ వైద్యులు, డాక్టర్ పసుపులేటి రమేష్ నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం స్థానిక గోమతి క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణ ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న పసుపులేటి సేవలను డాక్టర్ నారాయణ కొనియాడారు

# చిరువ్యాపారులకు సిటీ ఎమ్మెల్యే నారాయణ చేయూత

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** నిరుపేద ప్రజల జీవనోపాధులు మెరుగుపరచడంతో పాటు నెల్లూరు అభివృద్దే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు గోమతినగర్ నారాయణ క్యాంప్ కార్యాలయంలో 18 మంది చిరువ్యాపారులకు టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన తోపుడుబండ్లను పంపిణీ చేశారు. కార్యాలయం వద్దకు వచ్చిన చిరువ్యాపారులను పేరుపేరున నారాయణ పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో కూడా అన్నీ విధాలా ఆదుకునేలా తెలుగుదేశంప్రభుత్వం ముందుంటుందని హామీ ఇచ్చారు. దీంతో డాక్టర్ పొంగూరు నారాయణకు చిరువ్యాపారులు చేతులెత్తి నమస్కరించి ఆనందభాష్పాలు చిందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. తమకు ఇంతటి సహాయం అందజేసిన నారాయణకు వారంతా ధన్యవాదములు తెలిపారు.

ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ మీద, పార్టీ మీద నమ్మకంతో అత్యధిక మెజార్టీ అందించిన ప్రజల రుణం తీర్చుకునేవిధంగా తన విధివిధానం ఉంటుందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయడమే పార్టీ సిద్ధాంతమని, తన ధ్యేయమని నారాయణ చెప్పారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను పర్యటన చేపట్టిన సమయంలో ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూశానన్నారు. వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గెలిచిన మరుక్షణం నుంచే ముందడుగు వేస్తున్నట్లు తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో 94 వేల నివాసాలు ఉండగా దాదాపు 80 వేల ఇళ్లను స్వయంగా పరిశీలించానని చెప్పారు. ఈ సమయంలో కొందరు చిరువ్యాపారులు తమ బాధలను తెలియజేస్తూ... తోపుడుబండ్ల మీద ఆధారపడి బతికే తాము అధిక వ్యయానికి బండ్లు తీసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బండ్లు ఇస్తే కొంతమేర ఆదారంగా ఉంటాయని, వారి జీవనోపాధి కోసం తోపుడుబండ్లు అడిగారన్నారు. వారి కోరిక మేరకు ప్రస్తుతం 18 తోపుడుబండ్లను చిరువ్యాపారులకు అందజేసి వారి జీవనోపాధులు మెరుగుపడేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల కోడ్‌కు ముందుకు 150 తోపుడుబండ్లు ఇచ్చామని, అనంతరం మరో 200 బండ్లు అడిగారన్నారు. చిరువ్యాపారుల జీవనోపాధులు సరిచేసేవిధంగా తమ సొంత నిధులతో వీలైనంతవరకు సహాయసహకారాలు అందజేస్తామని తెలిపారు. గతంలో ఆదరణ ప్రోగ్రామ్ ద్వారా చేయూతనందించడం జరిగిందని... అయితే వైసీపీ ప్రభుత్వం అలాంటి వాటినన్నింటినీ క్లోజ్ చేసిందని మండిపడ్డారు. త్వరలో ప్రజోపకర పథకాలన్నింటిని తిరిగి పునఃప్రారంభిస్తామని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

# రోగుల ప్రాణాలతో చెలగాటం

-కార్పొరేట్ హాస్పిటల్ లు

-అధికారుల నిర్లక్ష్యం

-ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మెడికల్ మాఫియా



**నెల్లూరు (మేజర్ న్యూస్ )** నెల్లూరు జిల్లా లో కొందరు ఆర్. ఎం. పి డాక్టర్ లు వైద్యం అనుభవం లేకుండానే ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కార్పొరేట్ హాస్పిటల్ ల వ్యవహారం అయితే ఇక చెప్పనవసరం లేదు. కార్పొరేట్ హాస్పిటల్ లలో డాక్టర్ ల వద్ద సహాయకునిగా పనిచేసిన అనుభవం తో ఆ తరువాత వారే స్వంతం గా ఆర్. ఎం. పి. లేదా పి. ఎం. పి. డాక్టర్ గానో క్లినిక్ పేరుతో బోర్డు తగిలించుకొని రోగులను ఆకర్షిస్తూ కొందరు డాక్టర్ లు సంపాదనే ధ్యేయం గా అధ్రులు చాస్తున్నారు. ప్రజల ప్రాణాలను పణం గా పెట్టి, లక్షలు సంపాదిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలిసి, తెలియని వైద్యం చేసి ప్రజల ప్రాణాలు తీస్తు విషయం బయటకు రాకుండా మృతుడి కుటుంబ సభ్యులను రాజకీయ నాయకులతో బేరం పెట్టించడం, వినకపోతే భయపెట్టి ప్రాణం ఖరీదు కట్టించి చట్టానికి చిక్కకుండా దర్జాగా చలామణి అవుతున్నారని పలువురు వ్యక్యానిస్తున్నారు. ఇలా నకిలీ వైద్యుల పాలిట ఎందరో కుటుంబ సభ్యులు తమ వారిని పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇంత జరిగితున్నా కూడా జిల్లా వైద్యాధికారులలో చలనం లేకపోవడం గమనార్హం. వైద్యం వికటించి రోగులు చనిపోవడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. కొందరికి వైద్యం చేసే అర్హత లేకపోయినప్పటికీ వారికి ఉన్న రాజకీయ అండదండలతో అర్హత సర్టిఫికెట్ లు తెచ్చుకొని క్లినిక్ పేరు లతో హాస్పిటల్ లు పెడుతున్నారు. వీరికి తోడుగా డబ్బులు ఆశపడే అర్హత కలిగిన కొందరు డాక్టర్ లు అప్పుడప్పుడు ఆ క్లినిక్ లకు వెళ్లి రోగులకు చికిత్స అందిస్తుంటారు. మరికొందరు ఆర్. ఎం. పి. డాక్టర్ లు అయితే కమిషన్ లకు కక్కుర్తి పడి వాళ్లకు నచ్చిన కార్పొరేట్ హాస్పిటల్ లలో ఉన్న డాక్టర్ ల వద్దకు వెళ్ళాలని రెఫర్ చేస్తుంటారు. రోగుల నుండి వైద్య పరీక్షలు పేరు తో అధిక మొత్తం లో డబ్బులు దండుకుంటున్నారనే బహిరంగ రహస్యం. కొన్ని క్లినిక్ లలో అయితే వాళ్లే మందులు కూడా అమ్మి అధిక మొత్తం లో వసూళ్లు చేయడం దారుణమని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా లో ఇటువంటివి జరుగుతున్నా కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడం వెనుక వారికి ఎంతో కొంత మొత్తం లో ముడుపులు అందుతున్నాయనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్య శాలలో కోట్లాది రూపాయల నిధులతో పాటు, సదుపాయాలు సమకూరుస్తున్న అక్కడి డాక్టర్ లు, సిబ్బంది నిర్లక్ష్యం కారణం గా ప్రజలు ఆర్. ఎం. పి. డాక్టర్ ల వద్దకు గానీ, కార్పొరేట్ హాస్పిటల్ లను నమ్మి ప్రాణాలు మీదకు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.

## నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ తో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కమిషనర్ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. పలు విషయాలు పై వారు చర్చించుకున్నారు.

## కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి లకు కొండ్రెడ్డి రంగారెడ్డి ఫోన్

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**నెల్లూరు రూరల్ పరిధిలోని విజయ డైయిరీ అవుట్ లెట్ లు ఇప్పటివరకు విజయ డైరీ చైర్మన్ కొండ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అనుచరులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రంగారెడ్డి కారు డ్రైవర్ చంద్ర ఇప్పటికే రెండు విజయ డైయిరీ అవుట్ లెట్ ను ముత్తుకూరు సెంటర్ అన్నమయ్య సర్కిల్లో నిర్వహిస్తున్నారు. వాటికి సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్ లు ఇవ్వడంతో వాటిని అధికారులు తొలగించారు.

దీంతో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలుగుదేశం పార్టీ నేతలు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడినట్టు విశ్వ వర్గాల సమాచారం. తమ అనుచరులకు సంబంధించిన విజయ డైయిరీ అవుట్ లెట్ లకు సంబంధించి తిరిగి విద్యుత్ కనెక్షన్ లో పునరుద్ధరించేలా సహాయం చేయాలని కోరారు. కానీ కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డిలు ఈ విషయంలో తాము జోక్యం చేసుకోమని... ఇప్పటివరకు నెల్లూరు రూరల్ లో చేసినవి చాలని, ఓ నమస్కారం అంటూ ఫోన్ పెట్టేయడం గమనార్హం.

# కోవూరు నియోజకవర్గం

## మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ



**సంఘం, మేజర్ న్యూస్:–** ఈరోజు సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ అశోక్ మరియుసబ్ యూనిట్ ఆఫీసర్ ఆధ్వర్యంలోమలేరియా వ్యతిరేక మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించి మండలంలోని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మురికి నీరు నిల్వ ఉండుటవలన మలేరియా జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున మండలంలోని ప్రజలందరూ మురికి నీరు నిలువ లేకుండా చూసుకొని మరియు దోమల పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొనగలరని అదేవిధంగా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడుట వలన దోమల భారీ నుండి కాపాడుకోనగలరని తెలియజేశారు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే గా పాటించి ఇంటిలోని పాత్రలన్నిటిని శుభ్రపరిచి నీటి నిల్వలను తొలగించుట ద్వారా మలేరియా డెంగు భారీ నుండి రక్షించుకొనగలము మరియు సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకుని ద్వారా మండల ప్రజలందరూ సురక్షితంగా ఉండవచ్చునని తెలియజేయడమైనది అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలెనని శుభ్రమైన పాత్రలో వేడివేడిగాఆహార పదార్ధములు తయారు చేసుకొని తినవలేనని తెలియ జేయడమైనది.ఎవరైనా రెండు రోజులకు మించి జ్వరంతో బాధ పడుతున్న యెడల వెంటనే సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా పరీక్షలు చేయించుకొని ట్రీట్మెంట్ పొందగలరని తెలియ జేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్ కే ఖాదర్బాషా ఎం పి హెచ్ ఈ ఓ మల్లి కొండయ్య . ఆరోగ్య మేరీ హెల్త్ సూపర్వైజర్ జిలీల్ అహ్మద్ , ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగినది

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణంలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏఈ ఖుద్దూస్ భాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, చెట్ల తొలగింపు పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# వేడుకగా బ్రహ్మోత్సవాలు ముగింపు





**బుచ్చిరెడ్డిపాలెంమేజర్ న్యూస్:–** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ వీధులు భక్తులతో కిక్కిరిశాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు ముగింపు కార్యక్రమాలలో భాగస్వాములయ్యారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

**అలిగిన అమ్మవారు:–**

బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం అలకల తోపు కార్యక్రమం వైభవంగా జరిగింది. అలిగిన అమ్మవారు మిట్టి నుంచి ( ఆలయం) నుండి రథ మండపానికి వచ్చారు. బంధుమిత్ర సఫరీ వారంతో వెళ్లిన స్వామి వారు అమ్మవారిని బుజ్జ గించి తిరిగి ఆలయానికి తీసుకొచ్చే అలకల తోపు కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జొన్నవాడ గ్రామానికి చెందిన శ్రీశైలం కృష్ణమూర్తి హైమావతి ఉభయకర్తలుగా వ్యవహరించారు.

**శాస్త్రోక్తం గా ధ్వజ అవరోహణ :–**

ఉత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వాన సూచికంగా ఎగురవేసిన ధ్వజపటాన్ని ధ్వజ అవరోహణలో భాగంగా కిందకి దింపారు. అలకల తోపు కార్యక్రమంలో భాగంగా తిరిగి వచ్చిన స్వామి అమ్మవార్లు ఉత్సవ విగ్రహాలను ధ్వజ స్తంభాల వద్ద ఉంచి ధ్వజపటాలను అవరోహణం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ధ్వజస్తంభ ప్రసాదమైన కొడి ముద్ద అందజేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన కొండా మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ముగింపు ఉత్సవాలలో భాగంగా స్వామి అమ్మవారు రాత్రి అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూలు, గజ మాలలతో అశ్వ వాహనాన్ని అలంకరించి, స్వామి అమ్మవార్లను కొలువు తీర్చారు. మంగళ వాయిద్యాలు పండితుల వేదమంత్రోచారణల నడుమ గజవాహనం గ్రామోత్సవం జరిగింది. భక్తులు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను దర్శించుకొని , మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జొన్నవాడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు చిక్కుడు వెంకట కృష్ణానంద బాబు జ్ఞాపకార్థం కుమారుడు వెంకట కామేశ్వర ప్రసాద్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

**వేడుకగా ఏకాంత సేవ :–**

వేడుకగా ఏకాంత సేవ పది రోజులపాటు వివిధ వాహన సేవలో అలసి సొలసి స్వామి అమ్మవార్లు ఏకాంత సేవలో సేద తీరారు. ఈ కార్యక్రమాన్ని అర్చకులు కోలాహలంగా నిర్వహించారు. శ్రీవారిని ప్రత్యేక పూలతో పల్లకిపై కొలువు దీర్చి వివాహనంత్రం సాంఘ్యాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పేరంటాళ్లు స్వామి అమ్మవార్ల పక్షం వహించి అల్లరి పాటలతో ఆట పట్టించారు. పూల పాన్పులో కొలువుదీరిన శ్రీవారిని భక్తులు తిలకించి పరవశించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వింజమూరు కు చెందిన దర్శి సుబ్బారావు ఉభయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ మావులూరి శ్రీనివాసులు రెడ్డి , ఆలయ ఈవో వి గిరి కృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. బుచ్చిరెడ్డిపాలెం సిఐ హైమారావు బందోబస్తు నిర్వహించారు. ముగింపు ఉత్సవాలలో ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం ఉన్నట్టా... లేనట్టా...?





**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్)** ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం కాలుష్యం తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న మార్కెట్లో, హొటల్లో ప్లాస్టిక్కవర్లలో నిత్యావసర సరుకుల నుండి కూరల ప్యాకింగ్ కు ప్లాస్టిక్ కవర్ల వినియోగం కొనసాగుతూనే ఉంది. చూస్తుంటే అసలు ప్లాస్టిక్ పై ఉన్నట్టా లేనట్టా అన్న అనుమానంకలుగుతుంది. వ్యర్థ ప్లాస్టిక్ లో 10 శాతమే రీసైక్లింగ్ అవుతుంది. ఆహార ప్యాకింగ్, బాటిల్లు వాటి మూతలు, స్ట్రాలు, ఆహార డబ్బాలు, పెన్నులు, టూత్ బ్రష్ లు ఇలా ఎన్నో రకాల ప్లాస్టిక్ వస్తువులను వాడడం వలన పర్యావరణానికి మానవాళి ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారనుంది. ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించామని వాటిని వినియోగించకూడదని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలంటూ గతంలో ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలుఇవ్వడం జరిగింది. నిషేధమంటూ దాడులు చేయడంమినహా పూర్తిస్థాయిలో అరికట్టలేక పోతున్నారు. ఇప్పటికీ దుకాణాల్లోప్లాస్టిక్ కవర్ల కొనసాగుతూనే ఉంది. అక్కడక్కడ కొంత వినియోగం తగ్గిన అధిక శాతం వినియోగిస్తున్నారు. చికెన్ దుకాణాల్లో, టీ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లలోనే టీ పార్సిల్ కొనసాగుతుంది. ఇప్పటికీ ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు పలు రకాలవస్తువులను ప్లాస్టిక్ తో తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. ప్రమాదకరమైన ప్లాస్టిక్ ను నిషేధించేందుకు ఉత్పత్తి వద్ద తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పల్లో ప్లాస్టిక్ కవర్లో కనిపిస్తున్నాయి. నిషేధించేందుకు ఎంత ప్రయత్నించినా ఇది అమలు కావడం లేదని చెప్పకనే చెప్పవచ్చు, వివిధ అవసరాల కోసం మార్కెట్కు వెళ్ళినప్పుడు తప్పనిపరిస్థితుల్లో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తప్పడం లేదు. ఆదివారం వస్తే జ్యూట్ బ్యాగ్, లోన ప్లాస్టిక్ కవర్లలో మాంసం, చికెన్ ఇలా దుకాణా దారులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పట్టించుకునే వారే లేరని ప్రజలు అధికారులు పూర్తిస్థాయిలో నిషేధం వైపుగా దృష్టి సారించాలనిప్రజలు కోరుతున్నారు.

# అజాతశత్రువు "ఆనం "

## -విజయోత్సవంలో "సూరా "

**ఆత్మకూరు, మేజర్ న్యూస్** : ప్రజాసేవలో మేటి, పాలనా సమర్ధత లో ఘనాపాటి, మాజీ మంత్రి, ఆత్మకూరు తెలుగుదేశం అభ్యర్ధి గా పోటీ చేసి ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డి అజాత శత్రువు అని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణం లోని 4వ వార్డ్ పరిధిలో సూరా ఆధ్వర్యం లో ఆనం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా సూరా భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ అభివృద్ధి నిరోధకులు మేకపాటి కుటుంబీకులకు ప్రజలు గుణపాఠం చెప్పి ఆనం కు విజయం చేకూర్చారని ఆయన అన్నారు. సమర్ధుడైన నాయకుడు ఆనం అని, మేకపాటిని ఓడించారని, ఆత్మకూరుకు అవినీతిపరుడి పీడ విరగడ అయిందని, ఆనం మంత్రి కానున్నారన్న ఆకాంక్ష అందరిలో ఉందని, ఆయన గెలుపుతో ఆత్మకూరుకు మంచి రోజులు వచ్చాయని, అభివృద్ధి పరుగులు తీయనుందని సూరా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచల రావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్,ఏ ఎం సి మాజీ చైర్మన్ ఇందూరు వెంకట రమణా రెడ్డి,



మాజీ ఉప మండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనివాసులు,నాయీ బ్రాహ్మణ సహకార సంఘ మండల అధ్యక్షుడు కిన్నెర నరసింహా రావు,తెలుగుదేశం నాయకులు పెరమన చంద్రశేఖర రెడ్డి, చిట్టమూరు వెంకటేశ్వర్లు రెడ్డి, దోర్నాదుల సురేష్ బాబు, సత్యనారాయణ, పొన్నూరు హాజరత్తయ్య, తిరగన శ్రీరాములు, చిల్లకూరు రమణా రెడ్డి,తోడేటి వెంకటయ్య,విజయ్, కేతా మస్తాన్ రెడ్డి, జయరామి రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## "ఆనం"ను కలిసిన చల్లా



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నూతన శాసనసభ్యులు గా ఎన్నికైన ఆనం రామనారాయణ రెడ్డి సీనియర్ నాయకుడు చల్లా రవికుమార్ రెడ్డి తన అనుచరులతో శుక్రవారం నెల్లూరు లో అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ గంధళ్ళ.వేణు 18 వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కలుషిత నీటితో అప్రమత్తంగా ఉండాలి

## పి.హెచ్.సి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో మంచినీరు కలుషితం అయ్యే అవకాశాలు ఉన్నాయని జాగ్రత్త వహించాలని అనంతసాగరం మండల పి హెచ్ సి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని గుంత బజార్ ప్రాంతవాసులు వాంతులు, విరోచనాల బారిన పడటంతో ఆయన అప్రమత్తం అయ్యారు. ఆ ప్రాంతానికి వెళ్లి బట్టేపాడు అనే బావి లోని నీటిని పరీక్షించి అవి కలుషిత జలాలుగా నిర్ధారించారు. వైద్య సిబ్బందితో బావినీటిని క్లోరినేషన్, పరిసరాల్లో బ్లీచింగ్ చేయించారు. కొద్ది రోజులపాటు బావినీటిని వాడరాదని కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలని ఆయన ఆ ప్రాంత వాసులకు సూచించారు. మండలంలోని ప్రజలు ఈ తరహా పరిస్థితులను గమనించి ముందస్తు వ్యక్తిగత చర్యలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో



పంచాయతీ సెక్రెటరీ మోహన్ కిషోర్, సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్ ప్రీతి, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, అబ్దుల్ ఖాదర్, ఎమ్మెల్యే హెచ్ పి ముషాల్, ఏఎన్ఎం కాజమ్మ, ఆశాలు కమలమ్మ ,సాబీర తదితరులు పాల్గొన్నారు.

## ఆనం ను కలిసేందుకు క్యూ కట్టిన నేతలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని కలిసేందుకు మండల టిడిపి నాయకులు పోటీ పడుతున్నారు. శుక్రవారం అనంతసాగరం మండలం పాతాళపల్లి గోవిందం పల్లి గ్రామాలకు చెందిన నాయకులు నెల్లూరులోని ఆనం నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. తన గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఆనం తెలిపారు.ఇదిలా ఉంటే ఇప్పటివరకు ఆనంతో పరోక్షంగా టచ్ లో ఉంటూ వచ్చిన వైసిపి పార్టీకి చెందిన ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులు సైతం ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మండలానికి చెందిన ఓ ప్రముఖ వైసిపి నాయకుడు ఓ వ్యక్తి ద్వారా పార్టీ ఫండ్ అంటూ ఆనంద్ కొన్ని లక్షల్లో నగదును ఇచ్చేందుకు చేసిన ప్రయత్నం అయింది. తాను పిలిచినప్పుడు కోరినప్పుడు సహకారం అందించకుండా ఇప్పుడు తగుదునమ్మా లాబీయింగ్ చేయడంపై ఆనం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## డీసీపల్లిలో పొగాకు ధరలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు శుక్రవారం రైతులు 947 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 878 బేళ్ళను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలవల్ల 40 బేళ్లు వెనుతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వాటిలో నో సెల్ -10, నోబిడ్ -7, ఆర్ఆర్ -2, సిఆర్- 21 గా పరిగణించబడ్డాయి. వేలంలో 24 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని 3,01,61,555 కోట్ల రూపాయలు హెచ్చించి 1,05,850కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ట పొగాకు ధర రూ. 330లు పలుకగా కనిష్ట పొగాకు ధర రూ. 204 లు పలికి సరాసరి మొత్తం మీద రూ. 284.95 లుగా నమోదయింది.

## ఏపిలగుంట దేవాలయంలో చోరీ



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండల పరిధిలోని ఏపిలగుంట ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం అర్ధరాత్రి ఎవరో గుర్తుతెలియని దుండగులు తాళాలను పగలగొట్టి పూజ సామాగ్రి గంటలు ఇతర వస్తువులను చోరీ చేసుకు వెళ్లారని గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం ఉదయం తెల్లారి జామున దేవాలయం వద్దకు వెళ్లగా తాళం పగలగొట్టి సామాన్లు చల్లచదురుగా పడిపోవడాన్ని గమనించి పరిశీలించి చూశామని వారు పేర్కొన్నారు. డబ్బులు ఉండే ఉండి పగలగొట్టేందుకు ప్రయత్నించగా వారి వల్ల కాకపోవడంతో వదిలేసి వెళ్లినట్లు తెలిపారు. ఈ చోరీ గురించి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వారు చెప్పారు.

## కామాక్షి తాయి సేవలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

## ఎమ్మెల్యే హొదాలో తొలిసారిగా విచ్చేసిన శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ఘనస్వాగతం పలికిన ఆలయ అర్చకులు



**బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్ )**జొన్నవాడ శ్రీ కామాక్షితాయి అమ్మవారి సేవలో శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తరించారు. కోవూరు శాసనసభ్యురాలిగా అఖండ విజయం సాధించిన శ్రీమతి ప్రశాంతి రెడ్డి గారు జొన్నవాడ కామాక్షి అమ్మవారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా అత్యంత వైభవంగా జరిగే అశ్వవాహన సేవలో పాల్గొన్నారు. జొన్నవాడ చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి కి దేవాదాయశాఖ అధికారులు మరియు అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో గర్భ గుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పట్టు వస్త్రాలతో సత్కరించారు. అనంతరం జరిగిన ఏకాంతసేవలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఆలయ అర్చకులు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు మరియు నైవేద్యాలతో అందచేశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్టం సుభిక్షంగా వుండాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెగళ్లపాడులో కూటమి సంబరాలు



**మర్రిపాడు మేజర్ న్యూస్:**కూటమి ప్రభుత్వం చారిత్రక విజయం సాదించిన సందర్భంగా పెగళ్లపాడు గ్రామంలో ఆనం రామనారాయణ రెడ్డి మద్దత్తుగా మాజీ సర్పంచ్ శేషం హజారత్ బాబు యాదవ్ మరియు జనసేన ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్ మరియు టిడిపి శ్రేణులు మరియు జనసైనికుల ఆద్వర్యంలో శుక్రవారం 101 కొబ్బరికాయలు కొట్టి దేవుడు మొక్కు తీర్చుకొని కేక్ కటింగ్ చేసుకొని బానసంచా పెల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో నాయకులు పుచ్చకట్ల వెంకట సుబ్బయ్య, పుచ్చకట్ల శ్రీనివాసులు మరియు యువ నాయకులు చిన్ను, పుచ్చకట్ల వెంకటేష్, చల్లకొలుసు వినయ్, పుచ్చకట్ల సుధీర్ తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి 16 రోజుల పండుగ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో శుక్రవారం శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి 16 రోజుల పండుగను తొగట వీర క్షత్రియులు ఘనంగా నిర్వహించారు ఇటీవల ఏఎస్పేట గ్రామంలో శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహొత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ మేరకు ఉత్సవాలు ముగించుకొని 16 రోజులు అయిన సందర్భంగా ఏఎస్ పేట లోని శ్రీ బాల చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానము నుండి గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమంలో గ్రామంలోని చేనేత కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉదయగిరి నియోజకవర్గం

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని కలిసిన చిరంజీవి రెడ్డి దంపతులు



**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లో మర్యాదపూర్వకంగా మెట్టుకూరు చిరంజీవి రెడ్డి దంపతులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించినట్లు సమాచారం భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు

## ఉదయగిరి రికార్డ్ నీదే సురేష్ అన్నా అంటూ క్రాకుంటూరు గ్రామం ఖాదర్ పాలెం" మహిళలు" శుభాకాంక్షలు



**కలిగిరి(మేజర్‌న్యూస్):**ఉదయగిరి నియోజకవర్గం నుంచి అదుభతమైన విజయం సాధించిన కాకర్ల సురేష్ ను గురువారం పూలమాలతో ఘనంగా సన్మనించిన ఖాదర్ పాలెం మహిళలు ఈ సందర్భంగా ఖాదర్ పాలెం మహిళాలు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో అద్భుత విజయం సాధించారాని, వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టినందుకు మునుపేనుడు లేని మెజారిటీ సాదించినదుకు అభినందనలు తెలియజేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించి సేవకుడిగా నిలిచి, ఉదయగిరి నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. కాకర్ల ట్రస్ట్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్ కి సంబంధించి ఫ్రీగా ట్రైనింగ్ ఇచ్చి కుట్టు మిషన్లు కూడా ఫ్రీగా అందించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి ఉదయగిరి నియోజకవర్గం లో మహిళలకు అండగా ఉంటారని కోరుకుంటున్నాము. అని కలిగిరి మండలం లోని క్రాకుటూరు గ్రామపంచాయతీ ఖాదరపాలెం నుంచి మహిళలు , బడుగు మాధవి, బడుగు భవాని,తాళ్ల సుగుణమ్మ, పరుచూరి జయమ్మ, కొమర వెంగమ్మ, పరుచూరి భారతి మరియు గ్రామం నుంచి భారీ ఎత్తున మహిళలు తరలి వచ్చి కాకర్ల సురేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్బైడ్ వినియోగంతో ప్రజల ఆ రోగ్యంతో చెలగాటం



**-కార్బైడ్తో మగ్గబెట్టిన మామిడి పండ్లు**

**- విచ్చలవిడిగా కార్బైడ్ వినియోగం**

**-పట్టించుకోని అధికారులు**

**ఉదయగిరి మేజర్ న్యూస్.**పట్టణంలో ఎక్కడ చూసినా కార్బైడ్ తో మగ్గబెట్టిన మామిడి పండ్లే కని పిస్తున్నాయి. సీజన్ ప్రారంభం నుంచే పక్వానికి రాని మామిడి కాయలను కృత్రిమ పద్ధతుల్లో మగ్గిం చి దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ప్రధానంగా బంగి నపల్లి, చెరుకు రసాలు, అంటు మామిడి, నీలం రకం మామిడి పండ్లను పక్వానికి రాకముందే కోసి కార్బైడ్ తో మగ్గబెట్టి మార్కెట్కు తరలిస్తున్నారు. కృత్రిమ పద్ధతుల్లో పండించిన తరువాత పసుపు వర్ణంలో నిగనిగలాడుతున్న మామిడి పండ్లను రకాన్ని బట్టి కిలో రూ.100 నుంచి రూ.150 చొప్పున విక్రయిస్తున్నారు. కార్బైడ్తో మగ్గించిన పండ్లను తింటే పలు ఆనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నా వ్యాపారులు పట్టించుకోవడం లేదు. మామిడిపళ్ల సీజన్ను సొమ్ము చేసేకునేం దుకు ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తూ ప్రజల ఆ రో గ్యంతోచెలగాటమాడుతున్నారు. ఇటీవల వాతావ రణ మార్పుల నేపథ్యంలో ఈదురుగాలులు, పడమటి గాలుల తీవ్రత పెరగడంతో తోటల్లో కాయలు రాలిపోతున్నాయి. వీటిని కార్బైడ్ ద్వారా ఒక్కరోజులోనే మగ్గబెట్టి హైవే పక్కన తాత్కాలికం గా ఏర్పాటు చేసిన దుకాణాల్లో విక్రయిస్తున్నారు.రసాయనాలతో మగ్గబెట్టిన విషయం తెలియని ప్రజలు ఇష్టంగా కొనుగోలు చేసి తిని ఇబ్బందులు పడుతున్నారు. కార్బైడ్ వాడకాన్ని నిషేధించినా.కృత్రిమ పద్ధతుల్లో కాల్షియం కార్బైడ్ వినియోగిం బి పండ్లను మగ్గబెట్టడాన్ని ప్రభుత్వం నిషేదిం చినా వ్యాపారులు లెక్కచేయడం లేదు. ఇతర పద్దతులతో పోలిస్తే అతితక్కువ ఖర్చుతో, ఒక్క రోజులోనే కార్బైడ్ ద్వారా పండ్లను మగ్గబెట్టే అవ కాశం ఉండడంతో వ్యాపారులు కార్బైడ్ను విచ్చల విడిగా వినియోగిస్తున్నారు. కార్బైడ్ ద్వారా మగ్గిం చిన పండ్లను తింటే నోటిపూత, చర్మం ఎర్రబా రడం, కళ్లు పొడిబారడం, నీరసం, వాంతులు తది తర సమస్యలు వస్తున్నా లెక్కచేయడం లేదు. చిన్నపిల్లల్లో సమస్య తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం కూడా ఉంది. ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారిన కార్బైడ్ వినియోగాన్ని ఆరికట్టే విషయంలో సంబంధిత అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరో పణలు వినిపిస్తున్నాయి. మామిడి తోటల్లోనే కాయలను కార్బైడ్ తో మగ్గబెడుతున్న విషయం తెలిసినా పట్టించుకోవడం లేదు. అసలు పండ్ల దుకాణాలవైపు కన్నెత్తి చూస్తున్న దాఖాలాలు కూడా లేవు. దీంతో వ్యాపారులు విచ్చలవిడిగా శాల రసాయనాలు వినియోగిస్తున్నారు. మామిడితో పాటు సపోటా, అరటి పండ్లను మగ్గబెట్టేందుకు కూడా కార్బైడ్ వినియోగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి కార్బైడ్ వినియోగించే వారిపై చర్యలు తీసుకోవాలనితెలిపారు.

# తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యనందిస్తాం...



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మా ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన సాణ్యమైన విద్యనందిస్తాం, విద్యార్థు లకు మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పుస్తకాలు ఉచితంగా అందజేస్తాం.. మీ పిల్లలను మా బడిలో చేర్చడంటూ శు క్రవారం మండలంలోని దాసరిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సాబీరాబేగం, ఉపాధ్యాయులు గ్రామంలోని ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్య, వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి కొంతమంది విద్యార్థులచే నూతన అడ్మిషన్స్ చేసుకొన్నారు.

## ఎంపీల బృందంతో కలిసి ఢిల్లీ చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**నూతనంగా ఎన్నికైన టీడీపీ ఎంపీలు పార్టీ అధినేత, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఢిల్లీ చేరుకున్నారు. నెల్లూరు ఎంపీగా ఘన విజయం సాధించిన శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా చంద్రబాబు నాయుడుతో కలసి ఢిల్లీలో ఉన్నారు. ఈ రోజు జరగబోయే ఎన్‌డీఏ కూటమి నేతల సమావేశంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకారంలో శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పట్టణానికి నైతిక దిక్కున కొండపై వెలసిన శ్రీ విద్య పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు లెక్కల వారి పాలెం గ్రామస్తులు ఉభయ దాతలుగా అమ్మవారి కార్యక్రమానికి అవసరమైన పూజా సామాగ్రిని తీసుకువెళ్లారు భక్తులు తెచ్చిన సామగ్రితో అమ్మవారి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకములు జరిపించారు పూజా కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారిని సరస్వతీదేవిగా సర్వాంగ సుందరంగా సర్వభూషితంగా అలంకరించి వీణపానియై పల్లకిపై అధిష్టింపజేశారు పల్లకిని మోసేందుకు భక్తులు పోటీలు పడ్డారు అమ్మవారిని ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణ గావించారు మధ్యాహ్నం కోలాట బృందం ప్రదర్శన భక్తులను అలరించింది అనంతరం గొప్ప అన్నదాన కార్యక్రమం జరిపించారు ఈ కార్యక్రమాలను శ్రీ వింజ పరమేశ్వరి అమ్మవారి భక్త బృందం పర్యవేక్షించారు

# కావలి నియోజకవర్గం

## విమానాశ్రయంలో చంద్రబాబును కలిసిన బట్టేపాటి అశోక్.



కావలి మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి కార్యాచరణతో రూపొందించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో పెను తుఫాన్ లాగా ప్రభంజనాన్ని సృష్టించిన విషయం అందరికీ తెలిసినదే అయితే ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఢిల్లీ వెళ్లేందుకు విజయవాడ విమానాశ్రయంలో కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కలిసి ధన్యవాదాలు తెలిపిన కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు విద్యసమస్త అధినేత బట్టేపాటి అశోక్ మాట్లాడుతూ, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసి పలకరించి నందుకు ఎంతో సంతోషంగా ఉందని, తను రాష్ట్ర రాజకీయాల్లో మంచి విజన్ కలిగిన ముఖ్యమంత్రి అని రాష్ట్రం అభివృద్ధి కి చంద్రబాబు నాయుడు సమర్థుడని వారు తెలిపారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన కావలి మున్సిపల్ బృందం



కావలి మేజర్ న్యూస్: కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కావలి మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి వారికి సలువతో సత్కరించి పూల బుకేను అందించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ డి ఈ మరియు మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఇతర సిబ్బంది ఉన్నారు.

## మృతుని ఆచూకీ తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించగలరు.



బిట్రగుంట మేజర్ న్యూస్:- కావలి - బిట్రగుంట రైల్వే స్టేషన్ ల మధ్యలో కిలోమీటర్ స్తంభం సంఖ్య 218/19-17 పోస్టుల మధ్య ఎగువ లైన్ కు దిగువ లైన్ కు మధ్యలో సుమారు 40-45 సం వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు నుండి జారిపడి మరణించాడు. సదరు వ్యక్తి బులుగు రంగు డిజైన్ కలిగిన తెల్లని నిండు చేతుల చొక్కా మరియు బులగు రంగు షార్ట్ ధరించి ఉన్నాడు .మృతుడిని కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మార్చురీ నందు భద్రపరిచి కావలి ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు కావలి ప్రభుత్వ రైల్వే పోలీసులను సంప్రదించగలరు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు.





కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఘనవిజయం సాధించిన విషయం అందరికీ తెలిసిందే.ఈ సందర్భంగా శుక్రవారం కావలి పట్టణం బృందావనం కాలనీలోని వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి సాదరంగా ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గానాలు మహిళలు చేశారు. కావలి పట్టణ ప్రజలు సుఖ ,సంతోషాలతో ఉండాలని ఎక్కడ కూడా కరువు, కాటకాలు రాకుండా నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ప్రజలు కూడా అందరూ సంతోషంగా జీవించాలని దేవున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి బృందావన కాలనీ సృష్టికర్త శ్రీరామ్ మాల్యాద్రి, ఆర్యవైశ్యులు మరియు ఇతరులు ఉన్నారు.

## టీడీపి కి మెజారిటీ వస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాలు విసిరిన వీర రఘు మాట మీద నిలబడాలి.



బోగోలు మేజర్ న్యూస్:-బోగోలు మండల వైసిపి మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీర రఘు ఎన్నికల సందర్భంగా టిడిపి నాయకులపై విమర్శలు కురిపించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ బోగోలు మండలంలోని 16 పంచాయతీలలో ఏ ఒక్క పంచాయతీలో నైనా టిడిపికి ఒక ఓటు మెజారిటీ వచ్చిన తాను మండలంలోని వైసీపీ పార్టీ నాయకులందరూ రాజకీయం సన్యాసం చేస్తానని సవాలు చేశారని, ఆ సవాలను స్వీకరించిన టిడిపి నాయకులు మండలంలోని పంచాయతీలలో టిడిపి మెజారిటీ సాధించిందని తెలిపారు. సవాలు విసిరిన మద్దిబోయిన రఘు మాటపై కట్టుబడి ఉండాలని రాజకీయ సన్యాసం చేయాలని సన్యాసానికి అవసరమైన నగదును కాషాయ వస్త్రాలను అందజేస్తామని తెలిపారు.తమ పార్టీ విధి విధానాలకు పుట్టినిల్లుని నోటికి వచ్చినట్లు తాము మాట్లాడమని తమ పార్టీ సిద్ధాంతాలు సంస్కారం నేర్పాయని అన్నారు. మీ పార్టీ మీ మాటమీద నిబద్ధత ఉంటే వెంటనే మాట మీద నిలబడి రాజకీయ సన్యాసం చేయాలని టిడిపి నాయకులు విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో భూగోలు టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, నేలపల్లి సుధీర్, రావి విజయ్, ఆదిశేషయ్య, మాధవరావు, తదితర పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసినోళ్లు గవర్నర్ ను కలవడమా

**-రెడ్లకు ఉన్న పేరును రోత పుట్టించిన జగన్మోహన్ రెడ్డి**

**-దాడులను ప్రోత్సహించడం టీడీపీ చరిత్రలోనే లేదు**

**-మా దృష్టంతా వైసీపీ పాలనలో సర్వనాశనమైపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంపైనే**

**-విజయవాడలో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



నెల్లూరు (మేజర్ న్యూస్ )ఎన్నికల ఫలితాలు వచ్చాక జగన్మోహన్ రెడ్డి మాటల తీరు చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది.రాష్ట్రం నాశనమైపోతోందంట, తెలుగుదేశం పార్టీ వాళ్లు దాడులు చేస్తున్నారన్నారు.ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే జగన్మోహన్ రెడ్డే అన్నారు.అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను విధ్వంసాలతో అరాచక ఆంధ్రప్రదేశ్ గా మార్చేసారన్నారు..
కీలక శాఖలను మూత వేయడంతో పాటు వ్యవస్థలను సైతం నాశనం చేసేశారన్నారు.అంతా చేసి ఇప్పుడు మళ్లీ బీద ఏడుపులు ఏడుస్తుండటం విడ్డూరంగా ఉందన్నారు.వైనాట్ 175 అని జగన్మోహన్ రెడ్డి బీరాలు పలుకుతుంటే ప్రజలు మాత్రం వైనాట్ 164 అంటూ మా కూటమిని గెలిపించి ఆయనకు బుద్ధి చెప్పారన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు గవర్నర్ దగ్గరకు మేము వెళ్లాల్సిన సమయంలో వైసీపీ నేతలను పంపడం జగన్మోహన్ రెడ్డి రివర్స్ విధానంలో భాగమే అన్నారు.మొన్నటి వరకు రాష్ట్రాన్ని సర్వనాశం చేసిన బ్యాచ్ గవర్నర్ ను కలవడమేంటి. కాపాడమని కోరడ మేమిటీ అని ఏద్దేవా చేశారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎందరో అమాయకులను నరికి నరికి ఉసురు తీసేశారన్నారు.
మాస్క్ అడిగిన వైద్యుడు సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్..ఇలా ఎంత మందిని బలితీసుకున్నారో...లెక్కేలేదు. ఎంత మంది ఆస్తులను నాశనం చేశారో..అంతే లేదన్నారు.పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన అరాచకాలు, దారుణాలు జగన్మోహన్ రెడ్డికి కనిపించలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకత్వం చరిత్రలో ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదు, ప్రోత్సహించదు కూడాఅని తెలియజేసారు.వైసీపీ పాలనలో ఆ నలుగురు రెడ్లు మంత్రులు, సలహాదారులుగా దోచుకుతినడమే పనిగా పెట్టుకుని రెడ్లకున్న గౌరవాన్ని పోగొట్టారన్నారు.ఉండే రెడ్లు చాలక ఇప్పుడు పద్మనాభరెడ్డి అంటూ మరో పెద్దమనిషి వారికి తోడవ్వడం విడ్డురంగా ఉందన్నారు.ప్రజలు మమ్మల్ని భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించారు. వారి నమ్మకాలను నిలబెడుతూ జగన్మోహన్ రెడ్డి నాశనం చేసిన రాష్ట్రాన్ని ఎలా గాడిపెట్టాలో చూస్తున్నామన్నారు.ఆర్థికంగా రాష్ట్రం కుదేలైపోయింది. నరేంద్ర మోదీ సహకారంతో దానిని ఎలా చక్కదిద్దాలో ఆలోచిస్తున్నామన్నారు.151 సీట్లతో గెలిచిన రాజశేఖర్ రెడ్డి కుమారుడు, యువకుడైన జగన్మోహన్ రెడ్డి ఎంతోకొంత ప్రజలకు మంచి చేస్తాడనుకున్నామన్నారు.కానీ ఇంత రోత పుట్టించి, ఆ రెండు అక్షరాలను భ్రష్టు పట్టిస్తాడని ఊహించలేదని బాధ పడ్డారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో మా తాతలు వారసత్వంగా ఇచ్చిన పొలాల పాసుపుస్తకాలపై ఆయన ఫొటోలేందో. మా భూముల్లో వాళ్ల పేరుతో హద్దు రాళ్లు ఏమిటో అర్థం కావట్లేదు అన్నారు.అధికారం వస్తుంటుంది..పోతుంటుంది...కానీ రాష్ట్రాన్ని ఇంతగా భ్రష్టు పట్టించిన రెడ్డి మరొకరు లేరని ఆయన గుర్తు చేశారు.

## హాస్పిటల్ డెవలప్ మెంట్ కమిటీ కో- ఆర్డినేటర్ ఛాంబర్ కు తాళం

### .. స్వాధీనం చేసుకున్న సూపరింటెండెంట్



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లో ఇప్పటివరకు హాస్పెటల్ డెవలప్మెంట్ కమిటీ కోఆర్డినేటర్ గా వ్యవహరించిన లక్ష్మీ సునంద చాంబర్ కు సంబంధించి జిజిహెచ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారు ఆ చాంబర్ కు తాళాలు వేశారు. కమిటీ కి ఎప్పుడో కాలం పరిమితి తీరిపోయింది. కానీ అధికార పార్టీ అండదండలతో ఇప్పుడు వరకు జిజిహెచ్ లో వారే ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం మారడంతో అధికారుల్లో కదలిక వచ్చి దిద్దుబాటు చర్యలో భాగంగా కోఆర్డినేటర్ ఛాంబర్ కు తాళాలు వేసి స్వాధీనం చేసుకున్నారు.

## వెంగమాంబ సన్నిధిలో వేలంపాటలు



**దుత్తలూరు మేజర్ న్యూస్.**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ ఆలయ ఆవరణలో శుక్రవారం ఈనెల 23 మంచి 27వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి వివిధ అంశాలపై బహిరంగ వేలంపాటలు, టెండర్లు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి వీ.ఉషశ్రీ ఆధ్వర్యంలో కోవూరు గ్రూపు దేవస్థానాల కార్యనిర్వాహణాధికారి సీహెచ్ కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో సీల్డు టెండర్లు, బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఆయా అంశాల్లో తక్కువ కోడ్ చేసిన వారికి టెండర్లు దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇలారి నాగయ్య. ఆలయ ఉపప్రధాన అర్చకులు బెల్లంకొండ పెద్దభద్రయ్య, ఆలయ సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేదగిరి లక్ష్మీనరసింహుని సన్నిధిలో డాక్టర్ పొంగూరు నారాయణ దంపతులు

**- స్వామివారికి పట్టువస్త్రాలు అందజేత**

**- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన నిర్వాహకులు**

**- ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందుకున్న నారాయణ, రమాదేవి దంపతులు**

**- ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నరసింహకొండలో వెలసి భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతోన్న శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారిని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ, ఆయన సతీమణి రమాదేవి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన నారాయణ, రమాదేవి దంపతులకు నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామివారికి పట్టువస్త్రాలను డాక్టర్ నారాయణ, రమాదేవి దంపతులు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. కాసేపు ఆలయంలో తిరుగాడుతూ అందరితో ఆప్యాయంగా మాట్లాడారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు ఆకాంక్షించారు.

# గుండె పోటు..... నివారణ

**నెల్లూరు (మేజర్ న్యూస్ ).** భారతదేశంలో గుండెపోటుమరణాలు కొలెస్ట్రాల్ పెరగడం కారణంగా ఎక్కువగా జరుగుతున్నాయని గుర్తుంచుకోండి. అమెరికాలోని చాలా పెద్ద కంపెనీలు భారతదేశంలోని హృద్రోగులకు వేలకోట్ల విలువైన మందులను విక్రయిస్తున్నాయి.

కానీ మీకు ఏదైనా గుండె సంభందించి సమస్య ఉంటే, డాక్టర్ యాంజియోప్లాస్టీ చేయించుకోమని చెబుతారు.

ఈ ఆపరేషన్‌లో, డాక్టర్ గుండె ట్యూబ్‌లో స్టంట్ అని పిలువబడే స్ప్రింగ్‌ను చొప్పిస్తారు.

ఈ స్టంట్ అమెరికాలో తయారు చేయబడుతుంది. మరియు దీని ఉత్పత్తి ధర కేవలం రూ.150-180.

ఈ స్టంట్‌ను ఇండియాకు తీసుకొచ్చి 3నుంచి5 లక్షల రూపాయలకు విక్రయించి దోచుకుంటున్నారు.

డాక్టర్లకు లక్షల రూపాయల కమీషన్ వస్తుంది. అందుకే యాంజియోప్లాస్టీ చేయించుకోమని పదే పదే అడుగుతారు.

కొలెస్ట్రాల్, బిపి లేదా గుండెపోటుకు యాంజియోప్లాస్టీ ఆపరేషన్ ప్రధాన కారణం.

ఇది ఎవరికీ ఎప్పుడూ విజయవంతం కాదు.

ఎందుకంటే డాక్టర్ హార్ట్ ట్యూబ్ లో పెట్టే స్ప్రింగ్ బాల్ పాయింట్ పెన్ను స్ప్రింగ్ లాంటిది.

అయితే కొన్ని నెలల్లోనే ఆ స్ప్రింగ్‌కి రెండు వైపులా కొలెస్ట్రాల్ మరియు కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.

దీని కారణంగానే రెండోసారి గుండెపోటు వస్తుంది.

మళ్లీ యాంజియోప్లాస్టీ చేయించుకోవాలని డాక్టర్ చెపుతారు.

లక్షల రూపాయలు దోచుకుని నీ ప్రాణం తీస్తారు.

ఆయుర్వేద చికిత్స

అల్లం రసం.....

ఇది రక్తాన్ని పలుచగా చేస్తుంది.

ఇది సహజ పద్ధతిలో నొప్పిని 90% తగ్గిస్తుంది.

వెల్లుల్లి రసం..

ఇందులో ఉండే అల్లిసిన్.

.. మూలకం కొలెస్ట్రాల్ మరియు బీపీని తగ్గిస్తుంది.

దాంతో హార్ట్ బ్లాక్స్ ఓపెన్ అవుతాయి.

**నిమ్మరసం.....**

ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం రక్తాన్ని శుభ్రపరుస్తాయి.

ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి

ఆపిల్ సైడర్ వెనిగర్....

ఇందులో 90 రకాల మూలకాలు ఉన్నాయి, ఇవి శరీరంలోని అన్ని నరాల బ్లాక్సు ను తెరుస్తాయి, కడుపుని శుభ్రపరుస్తాయి. మరియు అలసటను తొలగిస్తాయి.

**ఈ దేశీయ ఔషధాలు**



ఇలా ఉపయోగించండి....

1- ఒక కప్పు నిమ్మరసం తీసుకోండి

2- ఒక కప్పు అల్లం రసం తీసుకోండి

3- ఒక కప్పు వెల్లుల్లి రసం తీసుకోండి

4-ఒక కప్పు ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి...

నాలుగింటినీ కలపండి. మరియు తక్కువ మంట మీద వేడి చేయండి, 3 కప్పులు మిగిలి ఉన్నప్పుడు, దానిని చల్లబరచండి

ఇప్పుడు మీరు

దానికి 3 కప్పుల తేనె కలపండి.

ఈ ఔషధం 3 స్పూన్లు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోండి.

అన్ని బ్లాక్సు ఓపెన్ అయిపోతాయి.

ప్రతి ఒక్కరూ ఈ ఔషధంతో తమను తాము రక్షించుకొండి.

**గుండెపోటును ఎలా నివారించాలి....?**

గుండెపోటు సమయంలో చాలా మంది ఒంటరిగా ఉంటారు కాబట్టి, వారికి ఎటువంటి సహాయం లేకుండా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది.

గుండె పోటురాగానే మూర్ఛపోవడం ప్రారంభమవుతుంది. కేవలం 10 సెకన్లు మాత్రమే ఉంటాయి.

అటువంటి స్థితిలో, బాధితుడు తీవ్రంగా దగ్గాలి. దగ్గు చాలా బలంగా ఉండాలి.

ఛాతీలోంచి ఉమ్మి వచ్చేంతవరకు దగ్గాలి.

సహాయం వచ్చే వరకు

ప్రక్రియ పునరావృతం చేయాలి.

తద్వారా హార్ట్ బీట్ సాధారణంగా ఉంటుంది.

గట్టిగా దగ్గడంవలన ఊపిరితిత్తులు శ్వాస

ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తుంది

బిగ్గరగా దగ్గడం వల్ల గుండె కుంచించుకుపోయి

రక్త ప్రసరణ క్రమం తప్పకుండా నడుస్తుంది.

## జిల్లా ఎస్పీతో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ



**... నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ తో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఎస్పీ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. పలు విషయాలను వారు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, మదన్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అరవ శీను, శివయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

## జనసేన పార్టీ పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసిన : గునుకుల కిషోర్



**నెల్లూరు (మేజర్ న్యూస్)** తెనాలి ఎమ్మెల్యే గా గెలిచిన జనసేన పార్టీ పిఎసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ని తెనాలి లో కలసి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి శ్రీమతి విజయలక్ష్మి రానున్న ప్రజా ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో మంచి స్థానం దక్కాలని కోరుకోవడం జరిగింది..